నవభూమి
జిల్లా అనుబంధం
18 జనవరి,2025 శనివారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in

విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై సానుకూలంగా

# స్పందించాలి

జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల –నవభూమి :** విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారంలో అధికారులు సానుకూలంగా స్పందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కార కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జరిగింది.దివ్యాంగుల నుంచి వచ్చిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.గతంలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆరా తీశారు.జిల్లాలో వికలాంగుల సంక్షేమ కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదన పంపామన్నారు.జిల్లా నలుమూలల నుండి జిల్లా కేంద్రానికి దివ్యాంగులు వచ్చేలా బస్సు సౌకర్యం ఏర్పాటుపై చర్చించారు.దివ్యాంగులు బాపట్లకు వచ్చేలా బస్సు సౌకర్యం ఎందుకు ఏర్పాటు చేయలేదంటూ ఆయన అసహనం వ్యక్తపరిచారు.దివ్యాంగులు అర్జీలు పెట్టి నెల గడిచినా ఎందుకు స్పందించలేదని ఆరా తీశారు.బస్సు సౌకర్యంపై వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి ఆర్టీసీ అధికారులకు పంపాలని దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి ని ఆదేశించారు.ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే దివ్యాంగులకు కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపడతామన్నారు.మంచం పట్టిన వ్యాధిగ్రస్తులకు రూ.15వేలు పింఛను మంజూరు కొరకు గుంటూరు జనరల్ ఆసుపత్రికి తీసుకువెళ్లే బాధ్యత జిల్లా వైద్య శాఖ అధికారిపై ఉందన్నారు.అక్కడ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తేనే పింఛన్ మంజూరు అవుతుందన్నారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించుటకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అర్జీలను వెనువెంటనే పరిష్కరిస్తే అర్జీదారులు సంతోషం వ్యక్తపరుస్తారన్నారు.వచ్చిన తక్కువ అర్జీలను కూడా పరిష్కరించకపోవడం పట్ల అధికారులలో నిర్లిప్తత వ్యక్తమవుతుందన్నారు.అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు.లేనిచో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి వారంలో మూడు రోజులపాటు బాపట్లలో అందుబాటులోనే ఉండి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజా సమస్యలపై ఆన్‌లైన్‌లో వచ్చిన అర్జీలను అధికారులు చూడటం లేదన్నారు.అర్జీల పరిష్కారంపై సంబంధిత అర్జీదారునికి ఫోన్ చేసి అవగాహన కల్పించాలన్నారు.వారిని సంతృప్తి పరచాలన్నారు.అర్జీలు పునరావృతం గాకుండా చూడాలన్నారు.కిందిస్థాయిలో అర్జీల పరిష్కారంలో నాణ్యత పెంచేందుకు గ్రామ,మండల స్థాయిలలో సిబ్బందికి శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.కులగణన కింద వచ్చిన అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు. కులగణన అర్జీల స్వీకరణ గడువు ఈనెల 16 నుండి 20 తేదీకి ప్రభుత్వం పొడిగించిందన్నారు.– ప్రతినెల మూడవ శుక్రవారం నిర్వహించే ప్రత్యేక దివ్యాంగుల సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని 4వ శుక్రవారానికి మార్చినట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు.గిరిజన ప్రజల సమస్యల పరిష్కార కార్యక్రమంతో పాటు దివ్యాంగుల సమస్యల పరిష్కార కార్యక్రమం కలిపి నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవలు అభినందనీయం





గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా

# నిర్వహించాలి



**బాపట్ల – నవభూమి :** గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు.76వ గణతంత్ర దినోత్సవం నిర్వహణపై జిల్లా అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రత్యేక సమావేశం జరిగింది.గణతంత్ర దినోత్సవం కొరకు పోలీస్ కవాతు మైదానాన్ని సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పోలీస్ కవాతు నిర్వహించేలా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్‌సిసి క్యాడెట్లు,స్కౌట్స్ విద్యార్థుల ప్రదర్శన నిర్వహణ పోలీసులు పర్యవేక్షించాలన్నారు.వేడుకలు జరిగే మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు.ముఖ్యంగా వేదిక అలంకరణ ఆర్డిఓ పర్యవేక్షించాలన్నారు.వేడుకలు జరిగే మైదాన ప్రాంతం పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మున్సిపల్ కమిషనర్‌దేనని చెప్పారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా స్టాల్స్ సిద్ధం చేయాలన్నారు.11 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు.అభివృద్ధిని చాటి చెప్పేలా 14 శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శన ఉండాలన్నారు.వేడుకల నేపథ్యంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందించు

జిల్లా కలెక్టర్ వెంకట మురళి

కోవాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు,లేదా వారి కుటుంబ సభ్యులు ఉంటే వేడుకలకు ఘనంగా ఆహ్వానించాలన్నారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు.వేడుకలలో పాల్గొన్న వారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు.అలాగే తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు.అతిథులకు గ్యాలరీలు ఏర్పాటు చేసి ఘనంగా ఆహ్వానించాలన్నారు.జిల్లా అభివృద్ధిలో విశేషసేవలు అందించిన ఉద్యోగులకు ఉత్తమ పరిష్కారాలు అందించాలన్నారు.ఎంపిక ప్రక్రియ శరవేగంగా చేపట్టాలన్నారు. రాజభవన్‌లో జరిగే వేడుకలలో పరిష్కారాలు అందించడానికి సామాజిక సేవలు,పర్యావరణ పరిరక్షణ కొరకు విశేషంగా కృషి చేస్తున్న వారిని ఎంపిక చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,అదనపు ఎస్పి విఠలేశ్వర్‌రావు,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానం ఒక పవిత్ర కార్యం

### అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న







**దెందులూరు, నవభూమి** :అన్ని దానాలలో కల్లా అన్నదానం చాలా గొప్పదని, తన తండ్రి సంవత్సరికం రోజున పదిమందికి ఆకలి తీర్చడం నిజంగా ఒక అదృష్టమని అన్నదమ్ములైన దెందులూరు మండలం పోతునూరు గ్రామపంచాయతీ శివారు ఉండ్రాజవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. పోతునూరు ఎంపీటీసీ నరేష్. దంపతులు. గుంటూరులో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సున్నా సుమన్ దంపతులు అన్నారు. శుక్రవారం ఏలూరులోని గ్లేవియర్ నగర్ లో ఉన్న ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే మదర్ తెరిసా ఆశయాలు ఆశలకు అనుగుణంగా విహాన్ చారిటబుల్ ట్రస్ట్ బాయ్స్ చిల్డ్రన్ హెూమ్ కు చెందిన చిన్నారులకు తన తండ్రి సంవత్సరికమును(జ్ఞాపకార్థం )రోజును పురస్కరించుకొని వారు కుటుంబ సమేతంగా విద్యార్థులకు అన్నదానం అందించారు.

## దెందులూరు గ్రామ పంచాయతీని ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి

### దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ

**దెందులూరు .జనవరి 17 నవభూమి** దెందులూరు నియోజకవర్గం లోని దెందులూరు గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిదెందుకు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సహాయ సహకారాలతో గ్రామంలో సమస్యల పరిష్కారం రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ అన్నారు.దెందులూరులో నూతన సాల్వేషన్ ఆర్మీ చర్చికి వెళ్లేందుకు రోడ్డు మంజూరుకు కృషి చేస్తానని దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ అన్నారు. శుక్రవారం దెందులూరు సాల్వేషన్ ఆర్మీ చర్చి స్థలదాత కుటుంబ సభ్యులు పల్లె శామ్యూల్ గాంధీ. యుగంధర్ హర్షవర్ధన్ కుటుంబ సభ్యులు కోర్ ఆఫీసర్ మేజర్ రమణయ్య. సంఘస్తులు సర్పంచ్ కు రోడ్డు ఆవశ్యకతపై వివరించారు. అనంతరం హర్షవర్ధన్ బెతస్థ గాస్పల్ చర్చ్ దైవజనులు పాస్టర్ విశాల్ కుటుంబ సభ్యులు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ కల్నల్ జోషి పాస్టర్ ప్రసాద్ సంఘ పెద్దలు సంఘస్తులు గౌడ సంఘ సభ్యులు ఉన్నారు.



### బీసీల,గౌడల అభివృద్ధికి రవీందర్ గౌడ్ చేస్తున్న

# సేవలు అభినందనీయం

**దెందులూరు జనవరి 17 నవభూమి** వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన జై గౌడ సంఘం జిల్లా నాయకులు. దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నూతి రవీందర్ గౌడ్ చల్ల చింతలపూడితో పాటు నియోజకవర్గ సేవా కార్యక్రమాలు చేస్తున్న ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నూతి రవీందర్ గౌడ్ ను సన్మానించిన పలువురు జై గౌడ సేన సంఘం సభ్యులు తనకున్న దాంట్లోనే నలుగురికి సహాయం చేయడం ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే మదర్ తెరిసా ఆశయాలకు అనుగుణంగా. త్యాగానికి పౌరుషానికి సేవకు ప్రతిరూపమైన సర్దార్ గౌతు లచ్చన్న. పాపన్న గౌడ్ లక్ష్యాలకు అనుగుణంగా బీసీలకు రాజ్యాధికారం రావాలనే ఉద్దేశంతోనే తాను దెందులూరు అసెంబ్లీ ఎమ్మెల్యే ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశానని తనకున్న దాంట్లోనే నలుగురికి సహాయం చేస్తూ ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తానని చల్ల చింతలపూడి గ్రామానికి చెందిన జై గౌడ సేన సంఘం జిల్లా నాయకులు. దెందులూరు అసెంబ్లీ నియోజవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నూతి రవీందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని గౌడ వీధిలో స్థానిక గౌడ్ సంఘం నాయకులతో కలసి. వాతావరణంలో చలిగాలులు చలికాలం నిమిత్తం వృద్ధులు చలికి ఇబ్బంది పడకుండా ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నూతి రవీంద్ర గౌడ్ దుప్పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం జై గౌడ సేన రాష్ట్ర నాయకులు బొమ్మగాని బాలకృష్ణ గౌడ్. పలువురు గౌడ్ సంఘం నాయకులు



ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తూ దూసుకుపోతున్న దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామానికి చెందిన జై గౌడ్ సేన సంఘం నాయకులు నూతి రవీందర్ గౌడ్ను గౌడ రాష్ట్ర సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు

### అనుమతులు ప్రకారం లేని నిర్మాణాలను

# పిల్లర్ల దశలోనే తొలగించండి

◆ **టౌన్ ప్లానింగ్ కారులను ఆదేశించిన కమిషనర్ సూర్య తేజ**

**నెల్లూరు,జనవరి 17,నవభూమి:**:నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో పట్టణ ప్రణాళిక విభాగం నిర్మాణ అనుమతులు ప్రకారం లేకుండా నిర్మిస్తున్న భవనాలను పిల్లర్ల స్థాయి దశలోనే గుర్తించి నిర్మాణాలను తొలగించాలని ప్లానింగ్ విభాగం అధికారులు,వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులకు కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు.కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వారాంతపు సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించి ఆయన మాట్లాడారు భవన నిర్మాణ సమయంలో తప్పనిసరిగా అనుమతులు,ప్లాన్ నమూనాలు అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని, అలా ప్రదర్శించని భవనాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.నిర్మాణం పిల్లర్ల దశ దాటి పూర్తిస్థాయికి చేరుకున్న తర్వాత నిర్మాణాన్ని అనుమతులు లేని కారణంగా తొలగించాల్సి వస్తే యజమానులకు భారీ నష్టం చేకూరుతుందని ముందుగానే హెచ్చరించాలని కమిషనర్ సూచించారు.నిబంధనలను ఉల్లంఘించిన వారికి పిఓసీఓ, నోటీసులు జారీ చేసి ఛార్జ్ షీట్ ఓపెన్ చేయించాలని సూచించారు.ఆక్యుఫెన్సీ సర్టిఫికెట్లు తీసుకోకుండా భవనాలను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న వారిని గుర్తించి వెంటనే నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. అనుమతులు లేని ఫ్లెక్సీలను గుంజలతో సహా తొలగించేయాలని,అనధికార ప్రకటనల,పోస్టర్లను ఇతర ప్రచారాలను తొలగించే చర్యలను ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆదేశించారు.భవన నిర్మాణాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ నిర్మాణ సామాగ్రితో వీధులు ఆక్రమణలకు గురవకుండా చర్యలు తీసుకోవాలని, నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రకటనలను పన్నులను అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి తప్పనిసరిగా వసూలు చేసి జమ చేయించాలని కమిషనర్ సూచించారు.అనధికార లేఔట్లను గుర్తించి వాటి యజమానులకు అవగాహన కల్పించి రెగ్యులర్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వార్డ్ సచివాలయ కార్యదర్శులతోపాటు ప్లానింగ్ విభాగాలోని అధికారులంతా ఏ ఒక్క ఫైలు తమ లాగిన్లలో పెండింగ్ ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేసేస్తూ ఉండాలని కమిషనర్ ఆదేశించారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు అందరూ సమీక్షించుకొని ప్రణాళిక బద్ధంగా తమకు కేటాయించిన విధులను నిర్వహించాలని కమిషనర్ సూచించారు.విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు 45/2 సచివాలయం వార్డు ప్లానింగ్ కార్యదర్శి పార్థసారథి కు షోకాజ్ నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు.ఈ సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు,డీసీపీ పద్మజ,ఏసీపి వేణు, టిపిబిఓలు వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.





# బీసీలు యాదవుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తా

## మంత్రి కొలుసు పార్ధసారధి

## యాదవుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వెంకటసుబ్బయ్య యాదవ్



**దెందులూరు జనవరి 17 నవభూమి** ఏలూరు కలెక్టరేట్లో గోదావరి సమావేశ మందిరము నందు రాష్ట్ర గృహ నిర్మాణ. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథని కలసిన దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు రాష్ట్ర యాదవ సంఘం కీలక నాయకులు నెరుసు వెంకటసుబ్బయ్య యాదవ్ యాదవుల సమస్యల పరిష్కారం యాదవుల అభివృద్ధి సంక్షేమానికి వారికి ప్రభుత్వం అందించే పథకాలు తదితర సమస్యలపై మంత్రి కొలుసు పార్ధసారధి తో నెరుసు వెంకటసుబ్బయ్య యాదవ్ మాట్లాడారు. గొర్రెల పెంపకం గురించి, వాటికి వేసే షెడ్ల గురించి ఏ ఊరికి ఆ ఊరిలోనే పంచాయతీలో ఏ రుసుము కట్టకుండా పర్మిషన్ ఇచ్చేటట్టు ఇప్పించమని గతంలో మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తారని మంత్రి పార్ధసారథి యాదవ సంఘం నాయకులు నెరుసు వెంకటసుబ్బయ్య యాదవ్ కు తెలిపారు

# జంగం దేవరలకు నూతన దుస్తులు పంపించిన బిఆర్డి నర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్

## సుగిశెట్టి నూకరాజు దంపతులు



**దెందులూరు జనవరి 17 నవభూమి** హిందువుల ప్రాముఖ్యత కుటుంబ వ్యవస్థ బలోపేతం ఆచార సంప్రదాయాలు సంక్రాంతి అంటేనే ఆరోగ్యంగా ఆనందంగా కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా దేశంలోనే అతి ఎక్కువ మంది జరుపుకునే పండుగనే సంక్రాంతి అంటారని అలాంటి సంక్రాంతిని ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని దెందులూరు విజయ నగేష్ మరియు డిఆర్డి నర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్ సుగిశెట్టి నూకరాజు దంపతులు అన్నారు. శుక్రవారం సంక్రాంతి ముగింపు సందర్భంగా 20 మంది జంగాల దేవరలకు సుగిశెట్టి కుటుంబ సభ్యులు తన తండ్రి జ్ఞాపకార్థం సంక్రాంతి సందర్భంగా నూతన దుస్తులను సుబ్బిశెట్టి నూకరాజు దంపతులు మరియు విద్యార్థులు జంగర దేవార్లకు దుస్తులు అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు



## అన్న క్యాంటీన్ల నిర్వహణ

# తీరు మెరుగుపరచండి

◆ అధికారులను ఆదేశించిన కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు,జనవరి 17,నవభూమి:**:నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 7 అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షిస్తూ వాటి నిర్వహణ తీరును మెరుగుపరచాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు.అన్న క్యాంటీన్ల నోడల్ అధికారులు,క్యాంటీన్ ల నిర్వాహకులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ పరిధిలో పాత మున్సిపల్ ఆఫీస్,తడికల బజార్ కూడలి, ఇందిరా భవన్ రోడ్డు,ఫిష్ మార్కెట్, వెంగళరావు నగర్, మద్రాసు బస్టాండ్, రామ లింగాపురం కూడలి ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి ప్రజలకు మూడు పూటలా ఆహారాన్ని అందిస్తున్నామని తెలియజేశారు.అన్న క్యాంటీన్లలో క్వాలిటీ,క్వాంటిటీలను మెరుగుపరిచి, ఆహారంలో రుచి శుచి ఉండేలా అధికారులు, సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని ఆదేశించారు.అన్నా క్యాంటీన్ ల నిర్వాహకులు ప్రతీ క్యాంటీన్ లో తప్పనిసరిగా 7 మంది సిబ్బంది ఉండేలా చూసుకోవాలని,తయారీ ప్రాంతం నుంచి క్యాంటీన్ లకు సరఫరా చేసేందుకు, క్యాంటీన్లో ప్రజలకు వడ్డించేందుకు అవసరమైన మేరకు సిబ్బందిని పెంచుకోవడంతో పాటు తోపులాటలు జరగకుండా సెక్యూరిటీ ఏర్పాట్లను పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. సిబ్బంది హాజరు పట్టిక,విజిటర్స్ హాజరు పట్టిక, ఫిర్యాదుల పట్టికలను ప్రతి క్యాంటీన్లో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అన్ని క్యాంటీన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రతి క్యాంటీన్లో స్వచ్ఛమైన తాగునీరు కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత, ఎప్పటికప్పుడు ఆహారపు ప్లేట్లను శుభ్రపరచడం, ఆహారం అందించే వేళలను రద్దీ మేరకు పెంచడం, ఎక్కువ ఆహారం అవసరమైన క్యాంటీన్ కు ఎక్కువ మొత్తంలో సరఫరా చేయడం వంటి అంశాలపై దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పోలీసు విభాగం వారి సహకారంతో అన్ని క్యాంటీన్లలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్న క్యాంటీన్ల నిర్వహణకు సంబంధించిన ఏ ఒక్క అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఏవైనా సమస్యలు ఉంటే తప్పనిసరిగా తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ నోడల్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో నోడల్ అధికారులు చెన్నుడు, ఇనాయతుల్లా,వేణు,రహంతూ జానీ,డాక్టర్ చైతన్య,శ్రీనివాసులు,శేషగిరి రావు,క్యాంటీన్ ల నిర్వాహకులు గణేష్,అనిల్,సాయి, నిఖిల్ పాల్గొన్నారు.

## జీడి పిక్కలకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే

# కొనుగోలు చేయాలి:సిపిఎం

**మాడుగుల జనవరి 17 నవభూమి** జీడీ పంటకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని , పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని జిల్లా వ్యాప్తం గా దశలవారీగా జీడి రైతులతో కలిసి ఉద్యమం చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న పేర్కొన్నారు.శుక్రవారం వాలాబు పంచాయతీ లో విస్తృతంగా పర్యటించి స్తానిక గిరిజనులతో కలిసి జీడీ తోటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జీడీ పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు దళారీల చేతిలో దోపిడీకి గురై తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు.కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం , వాణిజ్య పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తుంటాయని , కానీ జీడి పంటకు మాత్రం మద్దతు ధర ప్రకటించడం లేదన్నారు.దీనిని అవకాశంగా తీసుకొని ప్రైవేట్ వ్యాపారులు తమకు ఇష్టం వచ్చిన ధరకు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేసారు.ధర నిర్ణయంలో ఎటువంటి శాస్త్రీయత గాని, పారదర్శకత గాని లేదన్నారు.ప్రతి సంవత్సరం జీడీ పిక్కలు 80 కేజీల బస్తా వ్యాపారులు 7000 రూపాయలకు మించి కోనుగోలు చేయడం లేదన్నారు.ఒక బస్తా జీడి పిక్కల నుండి 25 కేజీల పప్పు వస్తుందని కేజీ పప్పు ధర 800 రూపాయలు అంటే ఒక బస్తా పిక్కలు వలన 20 వేల రూపాయలు వస్తుందని తెలిపారు.ఒక బస్తా పిక్కలు ప్రోసెసిడింగ్ కి 2000 రూపాయలు ఖర్చు అవుతుందని అన్నారు.రైతులు కోరిన విధంగా బస్తా జీడి పిక్కల ధర 16,000 ప్రకటించిన ఇంకా వ్యాపారులకు 2000 రూపాయలు మిగులు తుందన్నారు.దీంతో పాటు జీడి తొక్క,నూక ఇతర ఉప ఉత్పత్తుల నుంచి కూడా వ్యాపారులు ఆదాయం పొందుతున్నారని తెలిపారు.దీని వలన అటు రైతులు ఇటు వినియోగదారులు కూడా దోపిడీకి గురవుతున్నారని తెలిపారు.కాబట్టి ప్రభుత్వమే జీడి పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు.జీడి పిక్కలు 80 కేజీల బస్తాకు 16 వేల రూపాయలు గిట్టుబాటు ధర ప్రకటించి ఆర్బికేల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. జీడి పంట విస్తరణకు మరియు నిర్వహణకు గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధరించాలి.స్థానికంగా పండిన జీడిపిక్కలు కొనుగోలు చేసిన తరువాత మాత్రమే విదేశీ జీడిపిక్కలు దిగుమతికి అనుమతించాలి.జీడి పరిశోధనా కేంద్రాలు ప్రాంతాల వారీగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన నాణ్యమైన మొక్కలు రైతులకు అందించాలి.ఉపాధి హామీ పథకం ద్వారా జీడి తోట అభివృద్ధికి ఎకరాకు 9 వేల రూపాయలు రైతులకు క్షేత్రస్థాయిలో అందించాలని తెలిపారు.జీడి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి రైతు భరోసా కేంధ్రాలు ద్వారా కోనుగోలు చేసెంతవరకు దశలవారీగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వెంకన్న స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డి.శంకర్ డి.సోమయ్య మామిడి దేముడు సిహెచ్ ఎరకయ్య సోములక్రిష్ణ డి.నారాయణ పి.అప్పలరాజు తో పాటు మహిళలు పాల్గొన్నారు.





## దెందులూరులో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు వర్ధంతి



**దెందులూరు జనవరి. 17 నవభూమి** ఆంధ్రుల ఆరాధ్య దైవం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం పనిచేసి బీసీల అభివృద్ధి సంక్షేమం అన్ని రకాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఇప్పటికీ ఎప్పటికీ అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు యుగపురుషుడని దెందులూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. మరియు మాజీ ఎంపీటీసీ ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్ అన్నారు. శనివారం దెందులూరు గ్రామంలోని నాలుగు రోడ్లు కూడలి వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా అన్న నందమూరి తారక రామారావు గారి 29 వర్ధంతి సందర్భంగా జనవరి 18 ఆయన సేవలను స్మరించుకుంటూ దెందులూరు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి దెందులూరు నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి. సర్పంచ్ తోట ఏసమ్మ. ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం. ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్. టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వర యాదవ్ తెలిపారు

## కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టువ్యాధిపై శిక్షణ



**కోసిగి జనవరి17 నవభూమి** కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం నాడు డాక్టర్ సి. రజిత ఆధ్వర్యంలో కుష్ఠ వ్యాధి ట్రైనింగ్ జరిగినది . ఈ నెల 20 వ తేదీ నుండి వచ్చేనెల ఫిబ్రవరి రెండో తేదీ వరకు కుష్ఠి వ్యాధిగ్రస్తుల ఇంటింటి సర్వే నిర్వహణ పై అవగాహన కల్పించడం జరిగింది ఇందులో సిహెచ్ఓ వి .ఈశ్వరమ్మ ఎంపిహెచ్ ఈ ఓ లు శ్రీనివాసులు, ఎల్లప్ప, సూపర్వైజర్లు రాముడు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పి లు,ఆశా కార్యకర్తలు హాజరైనారు.

## పెద్దమ్మ అవ్వ ఆలయ నిర్మాణానికి రూ.2,50,000 విరాళం

### విరాళం అందజేసిన శివారెడ్డి ట్రస్ట్ బోర్డ్ అధినేత బి నాకేష్ రెడ్డి

### సేవ చేయడం వరంగా భావిస్తా :బి. నాకేష్ రెడ్డి

**కౌతాళం, జనవరి17 నవభూమి:** మండలంలోని బదినేహాల్ గ్రామంలో పెద్దమ్మ అవ్వ ఆలయ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తానని చెప్పిన మాట ప్రకారం శుక్రవారం తన స్వగృహంలో శివారెడ్డి ట్రస్ట్ అధినేత బి .నాకేష్ రెడ్డి రూ. 2.50 లక్షలు విరాళంగా గ్రామ పెద్దలకు అందించారు. అలాగే ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే విద్యార్థి చదువు కోసం 20వేల రూపాయలు మాల నర్సప్పకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా నాకెష్ రెడ్డి మాట్లాడుతూ శివారెడ్డి ట్రస్ట్ బోర్డ్ ద్వారా విరాళాలు అందించడం, పేదలకు సాయం చేయడం, సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దేవుడు నాకు పేదలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించడం వరంగా భావిస్తానని చెప్పారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నాకేష్ రెడ్డిని సన్మానించారు. పేదలకు చేస్తున్న సాయం పై రుణపడి ఉంటామని ప్రజలు తెలిపారు.



## పులికనుమ నీటితో రైతులకు

# ఎంతో ప్రయోజనం







**కోసిగి.జనవరి17 నవభూమి** నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతున్న కోసిగి ప్రాంత ప్రజలకు రైతులకు పులికనుమ ప్రాజెక్టు నుండి వస్తున్న సాగునీరు ఒక వరం లా మారి రైతులకు కొంత ప్రయోజనం కలిగిస్తూ కొంతలో కొంత ఊరట కలిగిస్తున్నాయి.గత ప్రభుత్వం కోసిగి ప్రజలకు, రైతులకు తాగునీరు, సాగునీరు అందించడానికి ఏర్పాటు చేసిన సాగునీటి పైపు నుండి కోసిగి సమీపంలోని మెలోన్ వంక ద్వారా వస్తున్న సాగునీటితో చాలా మంది రైతులు వారి వారి పంటపొలాలకు మోటార్ల ద్వారాసాగు నీటిని పంపింగ్ చేసుకొని పంటపొలాలకు కట్టుకొంటు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మెలోన్ వంక నుండి వస్తున్న పులికనుమనీరు కోసిగి గ్రామం శివార్లలో గల పెద్ద వంక అయిన చాప వంక లో కలసి సజ్జల గుడ్డం, జంపాపురం, ఐరన్ గల్లు గ్రామాల మీదుగా వెళుతూ రైతులకు కూడ ఎంతో ఉపయోగ పడుతున్నాయి.అయితే మిగిలిన నీరు సమీపంలోగల తుంగభద్ర నదిలోకి కలుస్తున్నట్లు రైతులు తెలుపుతున్నారు.అయితే ఈ సందర్భంగా మెలోన్ వంక పరిసర ప్రాంతంలో పొలాలు ఉండే రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం పులికనుమ నీరు వస్తున్న మెలోన్ వంక ప్రాంతంలో ఒక తూము ఏర్పాటు చేసి ప్రతి 10 రోజుల కొకసారి సాగునీటిని వదులుతూ రైతులు వేసుకున్న పంటలకు సరిపడేటట్లు గా నీరువదిలితే ఎంతోరైతులకు ఉపయోగకరంగా ఉంటుందని, పంటల సీజన్లో కాకుండా సీజన్ లేనపుడు నీరు వదిలితే రైతులకు చాలా తక్కువ ప్రయోజనం ఉంటుందన్నారు.ఏది ఏమైనప్పిటికి ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి వదులుతున్న పులికనుమ ప్రాజెక్ట్ సాగునీరు రైతులకు ఉపయోగ పడేవిదంగా చర్యలు చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఆంధ్ర గోవా బీచ్‌లో ముగింపు రోజున

# పర్యటకులు కిటికిట

◆ విజయవంతం చేసినందుకు అందరికీ అభినందనలు ఎమ్మెల్యే ఆనందరావు

**ఉప్పలగుప్తం నవభూమి** ఆంధ్రా గోవా ఎస్ యానాం బీచ్ లో సంక్రాంతి సంబరాల ముగింపు ఉత్సవం సంగీత దర్శకుడు రఘు కుంచె నేపథ్యంలో పాటల నృత్యాలతో అందరినీ అలరించిందిమన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గారి సహకారంతో కోనసీమ దద్దరిల్లేలా జరిగిన ఈ సంక్రాంతి సంబరాల వేడుకకు మంత్రి సినీ పర్యటక కందుల దుర్గేష్ బీచ్ కి అభివృద్ధి సహకారాలు ఉంటాయని త్వరలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ వివరిస్తారని హామీ ఇచ్చారు అనంతరం ఆంధ్ర బీచ్ ఉత్సవ కమిటీ కుందుల దుర్గేష్ సత్కరించారు ఈ కార్యక్రమం నాయకులు ,రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు మరియు అల్లాడ స్వామినాయుడు ఆంధ్ర గోవా బీచ్ ఉత్సవ కమిటీ దంగేటి చిట్టిబాబు, కోక్ కన్వీనర్ లంకే భీమరాజు, కో కన్వీనర్ అయితా బత్తుల రాజశేఖర్, పలచోళ్ళ పద్మనాభం, దేశం చెట్టి లక్ష్మీనారాయణ, జనసేన నాయకులు ఇసుక పట్ల రఘుబాబు, కే తాతాజీ, లింగోలు పండు, చిక్కం సుధారాణి అయితబత్తుల అజయ్ సింగ్ ,కూటమి నాయకులు విచ్చేశారు.భారీ బాణసంచా కాల్చి సంక్రాంతి సంబరాలకు ముగింపు పలికారు.









## కౌలు రైతుల సమస్యలు పరిష్కరించండి



**కోసిగి జనవరి 17 నవభూమి** కోసిగి తోపాటు, మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపను గౌడ్. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనేయ కౌతాళం సిపిఐ మండల కార్యదర్శి ఈరన్న లు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతే నని, రైతు లేనిదే రాజ్యం లేదని ఇప్పుడున్న పరిస్థితుల్లో రైతులు సాగు చేస్తున్న పంటలకు సరైన వర్షాలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతో ఇంతో చేతికి వచ్చిన పంటకి కూడ సరైన గిట్టుబాటు లేక అప్పులు పాలై ఊరు వాడ వదిలి ఊర్లో ఉన్న భూములు కౌలుకిచ్చి వలసలకు వెళు తున్నారు. చాలామంది భూమిలేని వారు నిరుపేద కుటుంబాలు ఉన్నారని ఇలాంటి వాళ్లు కౌలుకు చేస్తున్నారని చాలా చాలామందికి కౌలు గుర్తింపు కార్డులు లేవన్నారు. ఇలాంటివారిని ప్రభుత్వం గుర్తించి కార్డులు మంజూరు చేయాలని, అదేవిధంగా కౌలు రైతులు గుర్తింపు కార్డు ఉన్న రైతులకు సంబంధం లేకుండా పంట రుణాలు షురిటీ లేకుండా మంజూరు చేయాలని రైతు సంఘం డిమాండ్ చేయడం జరిగింది. కౌలుకు చేస్తున్న రైతులపై బ్యాంకు మేనేజర్ స్పందించి ఇలాంటి వాళ్లు మా దగ్గరకు వస్తే మేము వీళ్ళకి సాయం చేస్తామని చెప్పడం జరిగింది .

## కొనసాగుతున్న వలసల పరంపర

### వలసలను అరికట్టడంలో అధికారులు విఫలం

### ఉపాధి హామీ కూలీల వలసలను నివారించే బాధ్యత ఉపాధి సిబ్బందికి అధికారులకు లేదా

### ప్రశ్నిస్తున్న కూలీలు, ప్రజాసంఘాలనాయకులు

**కౌతాళం, జనవరి17నవభూమి :** మండలంలో రోజురోజుకూ కూలీలు పట్టణాలకు వలస వెళ్తున్నారు. చేసేందుకు స్థానికంగా పనులు లేక, ఉపాధి పనులను సరిగా అధికారులు కల్పించక పోవడంతో కూలీలు వలసబాట పడుతున్నారు. మండలం లోని కాత్రికి, నదిచాగి, కౌతాళం గ్రామాల్లో పనులు లేక వలసబాట పట్టారు. ఇప్పటికీ 200 కుటుంబాలు వలస వలస బాట పట్టాయి. ఉపాధి పని చేసిన కూలీలకు డబ్బులు చెల్లించడంలో అధికారుల అలసత్వం వహిస్తున్నారని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారు. మండలంలోని 30 గ్రామాల్లో మండల ఉపాధి హామీ అధికారులు అవగాహన కల్పించడం లేదు. ఉపాధి హామీ పథకాన్ని నీరు గారుస్తున్నారు. గ్రామాల్లో పనిచేసే కూలీలకు జాబ్ కార్డు తొలగించి మీకు పనిలేదని చెబుతున్నారు. జాబ్ కార్డు లు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. అలసత్వం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలనీ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



### 25న భారత రాజ్యాంగం అంశంపై

## క్విజ్ పోటీలు:డిఈఓ షేక్ సలీం

**అమలాపురం జనవరి 17 నవభూమి** ఈనెల 25 వ తేదీ శనివారం భారత రాజ్యాంగంపై క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు .డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు .76 వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 9, 10 తరగతి విద్యార్థుల కోసం భారత రాజ్యాంగం అనే అంశంపై క్విజ్ పోటీలు గోదావరి భవన్లో నిర్వహించడం జరుగు తుందన్నారు ఈ పోటీ టీమ్ ఆధారంగా నిర్వ హించబడుతుందన్నారు. - ప్రతి టీమ్‌లో ముగ్గురు సభ్యులు ఉండవలసి ఉంటుంది. - సభ్యులు 9వ మరియు 10వ తరగతులకు చెందిన విద్యార్థులే అయి ఉండాలి. - పోటీ జనవరి 25 వ తేదీన స్థానిక కలెక్టరేట్లో గోదావరి భవన్ లో నిర్వహించ బడుతుంది. - ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించి, తుది జట్లకు ఫైనల్ పరీక్షలు నిర్వహించబ డతాయి. బహుమతులు:విజేత జట్లకు జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా జనవరి 26 న రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో బహుమ తులు ప్రదానం చేయబడతాయిఅని మరిన్ని పూర్తి వివరాల కొరకు- కె.ఎస్.వి. కృష్ణారెడ్డి 9492146689 -ప్రక్కి వీర బ్రహ్మానందం 9949536081- డాక్టర్ ఎస్.కె. సలీం భాష జిల్లా విద్యా శాఖాధికారి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వారిని సంప్రదించ వచ్చునన్నా రు.



### ఏప్రిల్ చివరినాటికి కాలువల అభివృద్ధి

## పనులు ప్రారంభించాలి



### జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల - నవభుమి :** నీటిపారుదల శాఖ ద్వారా చేపట్టిన కాలువల అభివృద్ధి పనులను ఏప్రిల్ చివరినాటికి ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాగార్జున సాగర్ కాలువలు, కృష్ణ పశ్చిమ డెల్టా కాలువల పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి ఏప్రిల్ చివరినాటికి పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నాగార్జునసాగర్ కాలువలు,కృష్ణ పశ్చిమ డెల్టా కాలువల జూన్ నాటికి పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గుంటూరు పర్చూరు ఛానల్ పనుల ప్రతిపాదనలను ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు అందించడానికి ఇబ్బంది లేకుండా కాలువల్లో సివిల్ వర్క్స్,పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని నాగార్జున సాగర్ ఆయకట్టు చివరి భూములకు మార్చి నెల చివరి వరకు సాగు నీరు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈసమావేశంలో గుంటూరు ఇరిగేషన్‌శాఖ సూపరిండెంట్ ఇంజనీరు వెంకటరత్నం,ఇరిగేషన్ శాఖ ఒంగోలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీనివాసరావు,డ్రైనేజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.మురళీకృష్ణ,ఇరిగేషన్ శాఖ అద్దంకి డిప్యూటీవ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగ మురళీమోహన్,ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

**బాపట్ల - నవభుమి :** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల డిపో మేనేజర్ బి.శ్రీమన్నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిధులు గా బాపట్ల డి.పి.టి.ఓ ఎం.రవికాంత్, ముఖ్య వక్తగా జిల్లా రవాణా శాఖాధికారి టికే పరంధామరెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖాధికారి పరంధామరెడ్డి మాట్లాడుతూ రహదారి భద్రత గురించి డ్రైవర్, కండక్టర్, మెకానిక్‌లను ఉద్దేశించి ప్రమాదాలు జరుగకుండా ఉండడానికి సూచనలు సలహాలు ఇచ్చారు. ఏ విధంగా డ్రైవింగ్ చేయాలో, వెహికల్ కండిషన్ ఏ విధంగా ఉండాలి కండక్టర్ వారికీ ఎలాంటి సహకారం అందించాలనే విషయాలు డ్రైవర్లకు తెలిపారు. ఎం.రవికాంత్ మాట్లడుతూ డ్రైవర్ అంటే ప్రయాణికులకు నమ్మకం, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఏకాగ్రత తో డ్రైవింగ్ చేయాలన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చి వారి మన్ననలను పొంది తద్వారా డిపోకు, సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ డ్రైవర్స్ అందరూ ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోవాలని, మానసికంగా శరీరకంగా మంచిగా ఉండాలని సర్వీస్ చేయునప్పుడు ఏకాగ్రత అవసరం అని మద్యపానం మానుకోవాలని సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. డ్రైవర్ సోదరులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్, మెడికల్ క్యాంపు, బ్లడ్ డొనేషన్ ప్రోగ్రాం రాబోయే రోజులలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులు యూనియన్ నాయకులు ప్రయాణికులు పాల్గొన్నారు.



## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు



**కర్లపాలెం, జనవరి 17 నవభూమి** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ కు చెందిన నిరుపేద కుటుంబం కు 10 కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ జిలాని ,షేక్ ఇబ్రహీం, షేక్ హబీబ్, షేక్ బహదూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## ఆజాద్ సతీమణి మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం

**పర్చూరు, జనవరి 17 నవభూమి** తెలుగుదేశం పార్టీ చిన్నగంజాం మండలం ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ కలాం ఆజాద్ సతీమణి సయ్యద్ ఖాజున్నీసా బీబీ మృతి పట్ల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆమె మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఖాజున్నీసా బీబీ మృతి ఆమె కుటుంబ సభ్యులకు తీరనిలోటు అన్నారు. ఆమె మృతి అత్యంత బాధాకరమన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల – నవభూమి :** సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు.రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా పండిరచిన సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన,అమ్మకాలను కలెక్టర్ ప్రారంభించారు.శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రదర్శనను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు,పురుగు మందులు వాడకుండా సహజ సిద్ధంగా పండిరచే పంటలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులను అధికారులు, ప్రజలు ప్రోత్సహించాలన్నారు.మరింత ఆరోగ్యంగా ఉండాలంటే సేంద్రియ ఉత్పత్తులను వినియోగించుకోవాలన్నారు.అధికారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉత్పత్తుల ప్రదర్శన,అమ్మకాలను కలెక్టరేట్లోనే అందుబాటులో ఉంచామన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ ఉత్పత్తుల అమ్మకాలు పెరిగితే కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డిడి విజయనిర్మల,సేంద్రియ వ్యవసాయ డిపిఎం వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.



### ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివాస్

# కార్యక్రమాలు నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల – నవభూమి :** స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివాస్ కార్యక్రమాలు ప్రతినెల మూడవ శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు.స్వచ్ఛభారత్– స్వచ్ఛత మిషన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని కలెక్టర్ చెప్పారు.పర్యావరణ పరిరక్షణ,ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు.ప్రజలు ఆరోగ్యంగా, ఆహ్లాదకరమైన వాతావరణంతో జీవించే అవకాశాలను కల్పించాలని ఉద్దేశించిందన్నారు. ప్రతి నెల ఒక అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకొని విస్తృతంగా కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.ఆ మేరకు జిల్లా యంత్రాంగం,ఎంపీడీవోలు, తహసిల్దార్లు సమగ్ర ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.ప్రతి నియోజకవర్గ కేంద్రం మండల కేంద్రాలలో ర్యాలీలు మానవహారం ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి మండలంలోనూ ఎంపిక చేసిన సచివాలయం పరిధిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెత్తను దహనం చేయరాదన్నారు.ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలలో చెత్త లేకుండా పరిశుభ్ర పరచాలని ఆదేశించారు.అక్కడ నుంచి తొలగించినచెత్తను నిబంధనల మేరకు చెత్త సంపద కేంద్రాలకు పంపాలన్నారు.కుళ్లిపోయే చెత్త,ప్లాస్టిక్ వ్యర్థాలతో వచ్చే చెత్త, ప్రమాదకరమైన చెత్తను వేర్వేరుగా వేసేలా ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు.ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలన్నారు.పర్యావరణాన్ని కాపాడుకోడానికి విస్తృతంగా మొక్కలు నాటాలని,వ్యర్థాల తొలగింపు పద్ధతి ప్రకారం చేపట్టాలన్నారు.బీసీలు,ఆర్థికంగా అత్యంత వెనుకబడిన కులాల వారు,కాపుల ఆర్థిక అభివృద్ధి కొరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని కలెక్టర్ చెప్పారు.ఈనెల 20 నుంచి 31వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఓబిఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.రణ సదుపాయం పొందగోరే అభ్యర్థులు గ్రామ,వార్డు సచివాలయాలను సంప్రదించాలన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలలో అధికారులు విధిగా ప్రోటోకాల్ పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.గవర్నర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం జీవో 520ను విడుదల చేసిందన్నారు. ప్రజా ప్రతినిధుల హోదాలు,వారి అధికారాల ఆధారంగా ప్రోటోకాల్ విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రోటోకాల్ పాటించకపోతే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ స్థాయిలలో ప్రోటోకాల్‌పై అధికారులకు అవగాహన ఉండాలని,ఉల్లంఘన జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలు, ఆహ్వాన పత్రికలు, శిలాఫలకాలలో పేర్లు పొందుపరచడంలోనూ ప్రోటోకాల్ విధిగా పాటించాలని ఆయన ఆదేశించారు.ప్రజల సమస్యలపై డిఆర్‌సిలో ప్రజా ప్రతినిధులు ప్రశ్నించిన అంశాలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు.ధాన్యం సేకరణలో బాపట్ల జిల్లా లక్ష్యం మేరకు 50వేల మెట్రిక్ టన్నుల సేకరణ జరిగిందన్నారు.అదనంగా మరో 25 వేల మెట్రిక్ టన్నుల సేకరణకు అనుమతివ్వాలని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు.వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో లక్ష్యాలు చేరుకోవాలన్నారు. వందరోజుల ప్రణాళిక అమలు,పురోగతిపై నివేదిక సిద్ధం చేయాలన్నారు.సాగునీటి కాల్వల పనితీరు,పూడికతీత పనులు,రబీ సీజన్లో నీటి విడుదల,ఎత్తిపోతల పథకాల అమలు తీరుపై సమీక్షించారు.ఉపాధి హామీ పథకం అమలు తీరు,అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలను చేరుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల

# ఆసుపత్రిగా మార్చుతా:ఎమ్మెల్యే బండారు

◆ మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఏర్పాటు





**మాడుగుల జనవరి 17 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ని 50 పడకల ఆసుపత్రి గా మార్చుతానని ఆసుపత్రి కమిటీ చైర్మన్ బండారు సత్యనారాయణమూర్తి అన్నారు.శుక్రవారం ఆసుపత్రి లో డాక్టర్.చంద్ర శేఖర్ అధ్యక్షులు ఆధ్వర్యం లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ తొలి సారి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ఏడాది కాలం తరువాత మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రి కి నూతన కమిటీ ఏర్పాటైంది అని అన్నారు.5 కోట్ల 30 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న నూతన భవనాలు పూర్తి కావాల్సి ఉందన్నారు .అలాగే ఆసుపత్రి లో కాలిగా ఉన్న వైద్యులు పోస్టులను భర్తీ చేస్తామన్నారు.అలాగే ఆసుపత్రి ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి చైర్మన్ గా ఏర్పాటైన కమిటీలో ఎంపిడిఓ కె.అప్పారావు , పంచాయితీ ఈఓ కె.మూర్తి బాబు , ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్.చంద్ర శేఖర్ , బీజేపి నుంచి మండల చాయరం , టీడీపీ కి చెందిన లెక్కల కాసు బాబు , ఝాన్సి సభ్యులు గా ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో మెగా జాబ్ ఫెయిర్



**జొన్నతాళి,జనవరి 17 నవభూమి** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ ఆర్ కో కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో రేపు అనగా శనివారం 18/01/2025 న ఉదయం 8.30 గంటలకు ఏలూరి క్యాంప్ కార్యాలయంలో టెక్ మహీంద్రా కంపెనీ జాబ్ ఫెయిర్ నిర్వహించడం జరుగుతుంది. డిగ్రీ, ఇంజనీరింగ్ నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని మనవి.

## కార్పొరేషన్ చైర్మన్‌ని కలిసిన.. ప్రముఖ వైద్యులు



**కొరిశపాడు, జనవరి 17 నవభూమి** కొరిశపాడు గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు కట్టా. సాయి తేజ శుక్రవారం రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి. విజయబాబును మంగళగిరి లోని కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాద ˇపూర్వకంగా కలిశారు. సందర్భంగా %ూజ% లకు సంబంధించి పలు సమస్యలను చైర్మన్ దృష్టికి డాక్టర్ తీసుకువెళ్లారు. కార్పొరేషన్ ద్వారా %ూజ% లకు రుణాలను మంజూరు చేసేందుకు కృషి చేయాలని చైర్మన్ ను కోరినట్లు ఆయన తెలిపారు.

## సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేసిన ఉద్యోగ సంఘం ప్రతినిధులు



**మాడుగుల జనవరి 17 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కమిటీలో ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే కి తమ సమస్యల ను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ 2019 లో ఇచ్చిన జీవో నెంబర్ 36 ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పదవి విరమణ వయస్సు ను 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉద్యోగ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అద్దంకిలో పర్యటించునున్న మంత్రి గొట్టిపాటి



**అద్దంకి, జనవరి 17 నవభూమి** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం అద్దంకి లో పర్యటిస్తారని మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని తెలిపారు. అనంతరం టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా జాగర్లమూడివారిపాలెం, సింగరకొండపాలెం గ్రామాలలో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారని పేర్కొన్నారు.

## పొగాకు కూలీలతో ముఖాముఖి: ఎస్సై మహమ్మద్ రఫీ





**మేదరమెట్ల,జనవరి 17 నవభూమి** కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో ఎస్సై మహమ్మద్ రఫీ శుక్రవారం రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ట్రాక్టర్ పై పరిమితికి మించి ఎక్కవద్దని ఎస్సై సూచించారు. ట్రాక్టర్ అంచుల వద్ద కూర్చోవద్దని ఆయన తెలియజేశారు. పరిమితికి మించి వాహనాలలో ప్రయాణం మీ జీవితాలకే ప్రమాదమని సూచించారు. కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు పాటించాలని ఎస్సై మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళ పోలీసు పాల్గొన్నారు.

## టీడీపీలోకి నాలుగు కుటుంబాల చేరిక

**కళ్యాణదుర్గం, – నవభూమి :** బ్రహ్మసముద్రం మండలం ముద్దలాపురం గ్రామంలో వైసీపీకి చెందిన నాలుగు కుటుంబాల వారు టీడీపీలోకి చేరారు. పట్టణంలోని ప్రజావేదిక వద్ద గురువారం వారు టీడీపీ నేత ధర్మతేజ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి ధర్మతేజ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారు మణికంఠ, లింగన్న మారుతి, గంగన్న తదితరులు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. చంద్రబాబు సీఎం అయిన ఆరు నెలల్లోనే అనేక అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఇందుకు ఆకర్షితులై తాము టీడీపీలోకి చేరామన్నారు. టీడీపీ ఎల్లవేళలా అండగా వుంటుందని ధర్మతేజ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, క్లస్టర్ ఇనచార్జి నాగరాజు , వాల్మీకి కార్పొరేషన రాష్ట్ర డైరెక్టర్ వైపీ రమేష్, మాజీ జడ్పీటీసీ వెంకటేశులు పాల్గొన్నారు.



# ఏడాదవుతున్నా అంతే

**ఇచ్ఛాపురం, – నవభూమి :**జిల్లాలోని పలాస, ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్లలో అభివృద్ధి పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఈ రెండు స్టేషన్లను 'అమృత్ భారత్' పథకం కింద ఎంపిక చేసినా.. ఆశించినస్థాయిలో అభివృద్ధి లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైల్వేకు అధిక ఆదాయం వస్తున్న స్టేషన్లలో పలాస రైల్వే స్టేషన్ ఒకటి. ప్రతిరోజూ ఈ స్టేషన్ నుంచి ఏడువేల మందికిపైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే, రైల్వే అధికారుల ఉదాసీనత కారణంగా ఈ స్టేషన్ అభివృద్ధికి నోచుకోవడం లేదు. అమృత్ భారత్ పథకంలో భాగంగా పలాస రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం రూ.24.50 కోట్లు మంజూరు చేసింది. ఈ పనులకు గతేడాది 26న ప్రధానమంత్రి మోదీ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. కాగా.. ఇప్పటివరకూ పది శాతం పనులు కూడా జరగలేదు. టిక్కెట్ కార్యాలయానికి అనుసంధానంగా ఒక ప్లాట్‌ఫారం నిర్మించాల్సి ఉంది. ప్రస్తుతం ఆ ప్రతిపాదనే లేకపోవడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రయాణికులు తమ వాహనాలు నిలుపుకొనేందుకు పార్కింగ్ స్థలాలు లేవు. దీంతో నో పార్కింగ్ జోన్‌లో వాహనాలు పెట్టుకొని ఇబ్బందులు పడాల్సి వస్తోంది. 2018లో తితలీ తుఫాన్ దెబ్బకు ఈ రైల్వేస్టేషన్ ధ్వంస మైంది. దీంతో రూ.5కోట్లతో రైల్వేస్టేషన్ మేనేజర్ గది, ప్రయాణికులు వేచిఉండే గది, అధికారుల కార్యాలయాలను నిర్మించారు. ఆ తరువాత ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదు. మొత్తం నాలుగు ఫ్లాట్‌ఫారాలు ఉండే పలాస రైల్వే స్టేషన్‌లో ఒక్క దానికి కూడా మరుగుదొడ్లు లేవు. గతంలో ఉన్న మరుదొడ్లను అభివృద్ధి పేరిట తొలగించారు. ఇంతవరకు వాటిని తిరిగి నిర్మించలేదు. ప్రతి రోజూ 7వేలకు పైగా ప్రయాణికులు రాకపోకలు సాగించే స్టేషన్‌లో మరుగుదొడ్లు లేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు కల్పించుకొని పలాస స్టేషన్ అభివృద్ధిపై రైల్వేశాఖ అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఎక్కడి వేసిన గొంగళి అక్కడే..ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌లో పలు సమస్యలు దర్శనమిస్తున్నాయి. ఒకపక్క మెరుగైన సౌకర్యాలు లేక.. మరోపక్క ప్రధాన రైళ్లు ఆగక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.17.98 కోట్లు మంజూరు చేసింది రైల్వేశాఖ. ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తికావడంతో సంబంధిత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించాడు. అయితే ఏడాది అవుతున్నా ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న మాదిరిగా పనులు ఉన్నాయి. అమృత్‌భారత్ నిధులతో స్టేషన్ ముందు భాగాన్ని ఆధునికీకరించాలి. ప్రయాణికులకు నీడనిచ్చేందుకు వీలుగా ప్లాట్‌ఫారంపై నిర్మాణాలు చేపట్టాలి. మరుగుదొడ్లు, ప్రయాణికుల వాహనాలు పార్కింగ్ చేసే విధంగా స్థలాల అభివృద్ధి, సాధారణ, ప్రత్యేక తరగతుల ప్రయాణికులు వేచి ఉండేందుకు వెయిటింగ్ గదులు వంటివి నిర్మించాల్సి ఉంది. కాగా ఒక్క నిర్మాణం కూడా పూర్తికాకపోవడంపై ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. స్టేషన్‌కు కూత వేటు దూరంలో రెండు అండర్ పాసేజ్‌లు నిర్మించాలి ఉంది. వాటికి సైతం అతీగతీ లేదు. పూరీ–అహ్మదాబాద్, హౌరా–యశ్వంత్‌పూర్ వంటి చాలా రైళ్లకు ఇక్కడ హాల్టింగ్ లేదు. దీంతో ప్రయాణికులు 50 కిలోమీటర్ల దూరంలోని పలాస రైల్వేస్టేషన్‌పై ఆధారపడుతున్నారు. లేదంటే 30 కిలోమీటర్ల దూరంలోని బరంపూర్(ఒడిశా) వెళ్లాల్సి వస్తోంది. పొరుగున ఉన్న బరంపూర్ స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. కానీ ఇక్కడి స్టేషన్ మాత్రం అలానే ఉండి పోతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా రైల్వేస్టేషన్ అభివృద్ధికి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

